ఎన్నికల నియమావళి పాటించాలి

మండల కేంద్రంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

- ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య
- కెరమెరిలో పోలీసు బలగాలతో కవాతు

కెరమెరి, మార్చి 27 : ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలని, లేదంటే వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో వాంకిడి సీఐ శ్రీనివాస్, కెరమెరి ఎస్ఐ గుంపుల విజయ్, కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని స్థానిక పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానితులు కనబడితే పోలీసులకు సమచారం అందించాలని, యువత వ్యవసనాలకు దూరంగా ఉండాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తూ, నేరాలు నిర్మూలించేందుకే ఈ కవాతు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ బలగాలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీలను పకడ్బందీగా చేపట్టాలి

వాంకిడి : వాహనాలు తనిఖీచేసి రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ సదయ్య

డీఎస్పీ సదయ్య

వాంకిడి, మార్చి 28 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వాహనాల తనిఖీలను పకడ్బందీగా చేపట్టాలని ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య సూచించారు. గురువారం మధ్యాహ్నం ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య, వాంకిడి ఎస్సై సాగర్‌తో కలసి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇంటర్ స్టేట్ చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీలను నిర్వహించి, వాహనాలు తనిఖీ చేసిన రికార్డును పరిశీలించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం పేలుడు పదార్థాలు, మారణాయుధాలు, వంటి వస్తువులను ఏవరైన రవాణాచేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీలలో పట్టుబడిన వాటిని సరైన ఆధారాలను చూపించాలన్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెక్ పోస్ట్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

వాంకిడి, మార్చి 28 : మండలంలో రోడ్డు ప్రమాదంలో బుధవారం జంబోజు ప్రభాకర్ (56) మృతి చెందాడని ఎస్ఐ సాగర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ప్రభాకర్ కార్పెంటర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం సాయంత్రం లక్ష్మీ నగర్ కాలనీకి వెళ్లి పని ముగించుకొని రాత్రి ఇంటికి వెళ్తున్న క్రమంలో మహారాష్ట్ర నుంచి హైదరబాద్‌కు పశువుల లోడ్‌తో వెళ్తున్న ఐచ్ఛర్ వ్యాన్ ఢీ కొనడంతో ప్రభాకర్ క్రింద పడగా ఐచర్ వ్యాన్ అతని మీది నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు అంబులెన్స్‌లో ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు.

జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపిక

యోగా పోటీలకు ఎంపికైన యోగి

కాగజ్‌నగర్/రెబ్బెన, మార్చి 28 : పట్టణానికి చెందిన యోగి జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు యోగ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కేసరి అంజనేయులు గౌడ్ గురువారం తెలిపారు. సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైయ్యారన్నారు. ఈ నెల 29 నుంచి 31 వరకు తమినాడులో జరిగే యోగసాన పోటీలలో 45-55 ఏళ్ల విభాగంలో రాష్ట్రం తరుపు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యోగ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, జిల్లాకు మంచి తేవాలని కోరారు. యోగాసన్ జిల్లా అధ్యక్షుడు కేసరి అంజనేయులుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక కిరణ్, ఫాతీమా కాన్వెంట్ ప్రిన్సిపల్ సిస్టర్ సపాల్య, ఆర్గనైజింగ్ సెక్రటరి కేసరి అలేఖ్య, కోశాధికారి జగన్నాథ ఓదేలు అభినందించారు.

బెల్లంపల్లి ఏరియా సమస్యలు పరిష్కరించాలి

మంత్రి శ్రీధర్‌బాబును సన్మానిస్తున్న బెల్లంపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు

రెబ్బెన, మార్చి 28 : బెల్లంపల్లి ఏరియాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని బెల్లంపల్లి ఏరియా ఐఎన్‌టీయుసీ ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ కోరారు. ఐఎన్‌టీయుసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పిలుపు మేరకు ఏరియా ఫార్మేషన్ కమిటి నాయకులు సిద్దం శేట్టి రాజమౌళి ఆధ్వర్యంలో తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్‌బాబును మర్యాద పూర్వకంగా కలిసి బెల్లంపల్లి ఏరియా లోని పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం శాలువ కప్పి సన్మానించారు. ఇక్కడ ఐఎన్‌టీయుసీ నాయకులు సంగెం ప్రకాశ్‌రావు, రామారావు, వినయ్‌కుమార్, సోకాల శ్రీనివాస్ లతో పాటు పలువురు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

రెబ్బెన, మార్చి 28: కృత్యాదార బోధనతో విద్యార్థుల్లో పఠనశక్తి పెంపొందించవచ్చునని రేకులగూడెం ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం మహేశ్ పేర్కొన్నారు. మండలంలోని రేకులగూడెం ప్రభుత్వ పాఠశాలలో గురువారం పఠనశక్తి పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు పఠనకృత్యాలు నిర్వహించటం వలన పిల్లలలో చదివే అలవాటు పెంపొందించే అవకాశం ఉంటుందన్నారు. రీడ్ టూ రూం సంస్థ వారు కొత్తగా పుస్తకాలు కొనుగోలు చేసి అందించటం జరిగిందని వాటిని సక్రమంగ వినియోగించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు రవీందర్, విద్యార్థులు ఉన్నారు.

వేసవిలో తాగునీటి ఇబ్బందుల్లేకుండా చూడాలి

- సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలి
- ఈ నెల 31తేదీకల్లా 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి
- అధికారులతో సమీక్షలో కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ఆసిఫాబాద్,మార్చి 28 : వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగు నీటికి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డీఆర్వో లోకేశ్వర్ రావు, డీఆర్‌డీవో సురేందర్,డీఎల్‌పీవో ఉమర్ హుస్సేన్‌తో కలసి సంబంధిత శాఖల అధికారులకు సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో జిల్లాలోని అన్ని పంచాయతీల్లో తాగునీటికి ఇబ్బందులు రాకుండా చేతిపంపులు, పంపుసెట్లు, మిషన్ భగీరథ పైపుల్లో ఏమైనా మరమ్మతులుంటే వెంటనే పూర్తిచేయాలన్నారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న చోట గ్రామ పంచాయతీల్లోని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రణాళికలు రూపొందించి సమర్పించాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి లేకుండా కమిషనర్లు, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నెల 31వ తేదీకల్లా 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్క కూలీకి 100 రోజులు పని కల్పించాలని, కూలీల హాజరు శాతం పెంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమాధికారి భాస్కర్, ఇంజినీరింగ్ అధికారులు, ఎంపీడీవో, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పర్యటన

వాంకిడి, మార్చి 28 : వేసవి నేపథ్యంలో ప్రజలకు తాగు నీరందించాలని, నిర్లక్ష్యం చేయడం సరికాదని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అధికారులను హెచ్చరించారు. గురువారం మండలంలోని ఎనోలి, కొలాంగూడ గ్రామాల్లో పర్యటించారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై కలెక్టర్ ఆరా తీశారు. ఎనోలి, కొలాంగూడలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ వల్ల కొంతకాలంగా తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వెంటనే మరమ్మతు చేపట్టి తాగు నీరందేలా చూడాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఆర్డీవో సురేందర్‌తో కలసి బెండార,వాంకిడి గ్రామాల్లో నిర్వహిస్తున్న నీటికుంట, కాలువల పూడిక తీత పనులను పరిశీలించారు. పోస్టల్ శాఖ సిబ్బంది తమ కూలీ డబ్బులు చెల్లించే విధంగా ఇబ్బంది పెడుతున్నారని, అకౌంట్‌లో డబ్బులు ఉన్నా తమకు ఇవ్వడం లేదని, కొంత మంది కూలీల అకౌంట్స్ లాక్ పడి ఉన్నా ఇప్పటివరకు అన్ లాక్ చేయలేదని ఉపాధి హామీ కూలీలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ రోహిత్, ఎంపీవో ఖాజా అజీజొద్దీన్, ఈజీఎస్ ఏపీవో శ్రావణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు ఉన్నారు.

పోలింగ్‌పై అవగాహన కల్పించాలి

కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

వాంకిడి : నీటికుంట నిర్మాణం, కాలువ పూడికతీత పనులను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ఆసిఫాబాద్, మార్చి 28 : పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై పోలింగ్ అధికారులకు ట్రైనర్లు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్, ఎన్నికల అధికారి వెంకటేష్ ధోత్రే అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం పోలింగ్ అధికారులకు శిక్షణ యిచ్చే మాస్టర్ ట్రైనర్లకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆర్డీవో లోకేశ్వర్ రావుతో సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ విధులు నిర్వహించే పీవో, ఏపీవోలు ఇతర పోలింగ్ సిబ్బందికి ప్రతి అంశముపై మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈవీఎం మరియు వీవీప్యాట్‌లపై అధికార్లకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ రోజు ఉపయోగించే ప్రతి ఫారాలు పూర్తి సమాచారంతో నింపే విధంగా శిక్షణ ఇవ్వాలని కోరారు. ఎలాంటి తప్పులు చేయకుండా వివరాలు నమోదు చేయాలని సూచించారు. మాక్ పోలింగ్ తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లకు ప్రాజెక్టర్ ద్వారా శిక్షణ యిచ్చారు. పోలింగ్ రోజున అధికారులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా చూడాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్, ఆసిఫాబాద్ తహశీల్దార్ శ్రీనివాస రావు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

'ఉపాధిహామీలో' కూలి పెంచుతాం

వాంకిడి, మార్చి 28 : మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసే కూలీలకు ఏప్రిల్ 1వ తేది నుంచి రోజువారి కూలి పెంచబడుతుందని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు.గురువారం అదనపు కలెక్టర్ దీపక్ తీవారి, గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టు అధికారి సురేందర్‌తో కలసి మండలంలోని బెండార, వాంకిడిలో జరుగుతున్న గ్రామీణ ఉపాధిహామీ పథకంలో చెపడుతున్న నీటికుంట నిర్మాణం, కాలువ పూడికతీత పనులను పర్యవేక్షించారు. అర్హతగల ప్రతిఒక్కరికి పనికల్పించాలని, ఏప్రిల్ 1నుంచి రోజువారి కూలి కొలతల ప్రకారం రూ.300లు చొప్పున పెంచడం జరిగిందని, ఈఅవకాశాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పనులు జరుగుతున్న ప్రదేశాలలో మౌలిక వసతులు తాగు నీరు, ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్, షామియానా నీడ వసతులు ఏర్పాటు చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన బెండార గ్రామపంచాయతీ కార్యదర్శి నియమాళిక, మండల పంచాయితీ అధికారి ఖాజా అజీజుద్దీన్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పంచాయతీ అధికారి ఖాజా అజీజుద్దీన్, ఎపీవో శ్రావణ్ , ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తుల గడువు పొడిగింపు

ఆసిఫాబాద్, మార్చి 28 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ, విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తు కోసం గడువు పొడగించినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఉటూరి శ్రీనాథ్ గురువారం ప్రకటనతో తెలిపారు. 6, 7, 8, 9వ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లు (బ్యాక్ లాగ్ పోస్టులు) భర్తీ చేయుటకు అర్హత గల విద్యార్థుల నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఖాళీల వివరాలు, ఆన్‌లైన్ దరఖాస్తుకోసం www.tswreis.ac.in వెబ్ సైట్‌ను సందర్శించాలని కోరారు. ఈ నెల 30వ తేదీలోగా ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 21న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.మరిన్ని వివరాలకు 9704550162 సంప్రదించాలని సూచించారు.

దూరదర్శన్ స్ట్రింగర్ల ఎంపానెల్ మెంట్ కొరకు ..

రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో రీజనల్ న్యూస్ యూనిట్, దూరదర్శన్ కేంద్ర స్ట్రింగర్ల ఎంపానల్ మెంట్ కొరకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆర్ఎన్ యుహెడ్, సంయుక్త సంచాలకులు (వార్తలు) రాహుల్ గౌలీకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు సమర్పించే ఆఖరి తేదీని ఏప్రిల్ 30 వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు వివరాల కొరకు ఆన్‌లైన్‌లో www.prasarbha rati.gov.in/pbvacancies వెబ్ సైట్ లో సంప్రదించవచ్చని తెలిపారు. అసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ఉమ్మడి జిల్లా రైతులకు సత్కారం

సత్కారం అందుకుంటున్న యువరైతు వడాయి శంకర్

బెల్లంపల్లిరూరల్, మార్చి 28: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల,కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన ఇద్దరు రైతులను గురువారం జగిత్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అధికారులు ఘనంగా సత్కరించారు. రెండు రోజుల ఉత్తర తెలంగాణ వ్యవసాయ పరిశోధన,విస్తరణ సలహాసంఘ సమావేశంలో మంచిర్యాల జిల్లా కాసిసేట మండలంలోని సంద్రోనిపల్లె గ్రామానికి చెందిన ఆర్గానిక్ రైతు పి.పెంటయ్య వరిపంటలో సేంద్రీయ పద్ధతిలో సాగు చేస్తూ పచ్చిరొట్టె ఎరువులు ,జీవన ఎరువులు, జీవ శిలీంధ్రాలె ఉపయోగిస్తూ భూసారాన్ని కాపాడుతుండటంతో పాటు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలను పాటిస్తూ పెట్టుబడిని తగ్గిస్తూ ఆధునికి వ్యవసాయ పద్ధతులతో వరి,పెసర,మినుము పంటలతో చిరుసంచులు సాగు చేస్తూ ఆదర్శ వ్యవసాయాన్ని చేపడుతున్నందుకు ఘనంగా సత్కరించారు.కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన యువ రైతు వడాయి శంకర్ అధిక సాంద్రత కల పత్తిని సాగు చేస్తూ సమగ్ర ఎరువుల,కలుపు,చీడపీడల యాజమాన్యాన్ని చేపట్టి పెట్టుబడిని నియంత్రించుకుంటూ ఎకరానికి 16క్వింటాళ్ల దిగుబడిని సాధించడంతో పాటు వరిలో చిరుసంచులు సాగు చేస్తూ విత్తనంగా తోటి రైతులకు అందజేయడంతో పాటు వివిధ పద్ధతుల్లో కూరగాయల సాగు చేపడుతూ వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరింపజేస్తున్నందుకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటరమణ, పరిశోధన సంచాలకులు డాక్టర్ రఘురామిరెడ్డి, విస్తరణ సంచాలకులు డాక్టర్ సుధారాణి, సహపరిశోధన సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్ ల చేతుల మీదుగా సత్కారం అందుకున్నారు.

పేకాట స్థావరంపై దాడి

హాజీపూర్, మార్చి 28: పేకాడుతున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం పేకాడుతున్న వారిని అదుపులోకి తీసుకొని నగదు రూ.3660, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనట్లు వెల్లడించారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల పరిశీలన

వేంపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్

సిర్పూర్(టీ), మార్చి 28 : మండలంలోని సిర్పూర్(టీ)-కాగజ్‌నగర్ ప్రధాన రహదారి వేంపల్లి గ్రామ సమీపంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను గురువారం సిర్పూర్(టీ) ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సికింద్రాబాద్ రైల్వే డీఆర్ఎం మరియు డీవోఎంలతో ఫోన్లో మాట్లాడారు. త్వరితగతిన రైల్వే గ్యాడర్ పనులను పూర్తి చేసి ప్రజలకు ఆర్వోబి అందుబాటులోకీ తీసుకురావాలన్నారు. అదే విధంగా సిర్పూర్(టీ) రహదారి బీటీ రెన్యువల్ కుడా జరుగుతుందనీ, అటవీ అనుమతుల కోరకు కొంతమేరకు రహదారి నిర్మాణం పూర్తవడంలో జాప్యం జరుగు తోందనీ, అది కుడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఆయన వెంట మండల బీజేపీ నాయకులు ఉన్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించాలి

సింగరేణి డైరక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి

ఖైర్‌గూడ ఓసీపీ క్యాలీ లో అధికారులకు సూచనలు చేస్తున్న సింగరేణి డైరక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, పక్కన బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

రెబ్బెన, మార్చి 28 : సింగరేణి సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు ప్రణాళిక ప్రకారం అధిగమించాలని సింగరేణి డైరక్టర్(ప్రాజెక్టులు మరియు ప్లానింగ్) వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియాలో గురువారం పర్యటించిన సింగరేణి డైరక్టర్ ఖైర్‌గూడ ఓసీపీ క్యారీ, వంతెన పనులు పరిశీలించిన అనంతరం అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి పలు సలహాలు, సూచనలు అందించారు. సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు సమన్వయం తో విధులు నిర్వహిస్తు ప్రతి ఒక్కరు రక్షణ సూత్రాలు పాటిస్తు బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా వార్షిక లక్ష్యాలపై దృష్టి సారించాలని సూచించారు. డైరక్టర్ వెంట బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్, ఏరియా ఏజీఎం తిరుమల్‌రావు, ఖైర్‌గూడ ప్రాజెక్టు అధికారి సత్యనారాయణ, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, ప్రాజెక్టు ఇంజనీర్ వీరన్న, గని మేనేజర్ ప్రవీణ్‌పాటింగ్ లతో పాటు పలువురు ఉన్నారు.

టాన్స్‌ఫార్మర్ కాయిల్స్ చోరీ

కాసిపేట, మార్చి 28 : కాసిపేట మండలంలోని వెంకటాపూర్ శివారులోని పత్తి చేనులో 25కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌లోని రూ.5 వేల విలువైన 23 కిలోల అల్యూమినియం కాయిల్స్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

హెచ్ఎం పరశురాం సస్పెన్షన్

జైనూర్, మార్చ్ 28 : మండలంలోని పట్నాపూర్ ఆశ్రమ బాలికల పాఠశాల ప్రధానో పాధ్యాయుడు పర్శురాంను సస్పెండ్ చేస్తూ ఉట్నూర్ ఐటీడీ ఏపీ కుష్బూ గుప్త మంగళవారం రాత్రి సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. రెండు రోజుల క్రితం పట్నాపూర్ ఆశ్రమ బాలికల పాఠశాల నుంచి బియ్యం ఆటోలో తరలిస్తుండగా విద్యార్థులు పట్టుకున్న సంగతి తెల్సిందె. ఈ బియ్యం వ్యవహారంపై అధికారులు విచారణ జరిపి పివోకు నివేదిక ఇవ్వగా పీవో ఐటీడీఎ వెంటనే సస్పెండ్ ఆదేశాలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.

20 లీటర్ల గుడుంబా స్వాధీనం

జైనూర్, మార్చ్ 28 : ముందస్తు సమాచారం ప్రకారం మండలంలోని శివునూర్‌కు చెందిన చావళిబాయి ఇంట్లో అక్రమంగా 20 లీటర్ల గుడుంబా పట్టుకున్నట్లు జైనూర్ ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. పక్కా సమాచారం ప్రకారం ఆ గ్రామానికి వెళ్లి ఆమె ఇంట్లో తనిఖీ చేయగా గుడుంబా లభించినట్లు ఎస్ఐ తెలిపారు. గుడుంబా తయారుచేసి నిల్వ ఉంచిన చావళిబాయి పై కేసు నమోదు చేశామని ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

డీఎస్పీకి సన్మానం

డీఎస్పీ సదయ్యను సన్మానిస్తున్న ఆర్టీసీ డీఎం విశ్వనాథ్

ఆసిఫాబాద్, మార్చి28 : డివిజన్ పోలీస్ అధికారి సదయ్యను ఆర్టీసీ డీఎం విశ్వనాథ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పూల మొక్కను అందజేసి శాలువతో సన్మానించారు.అనంతరం డీపో పరిధిలోని బస్టాండ్లలలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలపై చర్చించారు.అయన వెంటా ఏఎంఎఫ్ ఉదయ్‌కుమార్ ఉన్నారు.

బ్రేక్‌ఫాస్ట్ బిల్లులు చెల్లించాలి

తిర్యాణి, మార్చి 28 : పెండింగ్‌లో ఉన్న సీఎం బ్రేక్‌ఫాస్ట్ బిల్లులు వెంటనే చెల్లించాలని మధ్యాహ్న కార్మికులు అధికారులను కోరుతున్నారు. మండలంలోని 78 ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న బోజనంతో పాటు సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ పాఠశాలలకు 2023 నవంబర్ నుంచి నేటి వరకు సుమారు 5నెలల నుంచి బిల్లులు రావడం లేదని తెలిపారు. దీంతో అరువుపై సరుకులు తేచ్చి విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందించడం జరుగుతుందన్నారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

తిర్యాణి, మార్చి 28 : పెండింగ్‌లో ఉన్న సీఎం బ్రేక్‌ఫాస్ట్ బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న బోజన కార్మికులు కోరుతున్నారు. మండలంలోని 78 ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న బోజనంతో పాటు సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం కొనసాగుతుంది. 5నెలల నుంచి బిల్లులు రావడం లేదని తెలిపారు. దీంతో అరువుపై సరుకులు తేచ్చి విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందించడం జరుగుతుందన్నారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో ఆర్థికంగా అనేక పాట్లు పడుతున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలని వినతి

రెబ్బెన, మార్చి 28 : సింగరేణి పరిసర గ్రామం గోలేటి అభివృద్ధికి సహకరించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ కు గురువారం వినతిపత్రం అందించినట్లు మాజీ ఉపసర్పంచ్, సేవాలాల్ ఉత్సవ కమిటి అధ్యక్షుడు రవినాయక్ తెలిపారు. గోలేటిలో గల జగదాంబదేవి, సేవాలాల్ ఆలయంకు ప్రహారి, రేకులషేడ్ నిర్మించాలని, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేయాలని, గోలేటి గ్రామంలోని యువత కోసం గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, నిరుద్యోగ యువతకు కాంట్రాక్టు కార్మికులుగా అవకాశం కల్పించాలని వినతి పత్రం ద్వారా కొరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోలేటి గ్రామ పెద్దలు అజ్మీర బలరాంనాయక్, లావుడ్య దుప్పనాయక్, అజ్మీర బాబురావు, అజ్మీర రామారావు, లావుడ్య లోకయ్యలతో పాటు పలువురు ఉన్నారు.

రూ. 2.66 లక్షలకు ఇసుక వేలం

రెబ్బెన, మార్చి 28: మండలంలోని పలు ప్రాంతాల్లో అక్రమంగా నిలువ ఉంచిన ఇస